ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – పాఠశాల విద్య

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ

అభ్యసనాఫలితాలు

తరగతి : 1 విషయం: Maths

## 1వ తరగతి పూర్తి అయ్యేసరికి గణితంలో విద్యార్థి (అభ్యాసకుడు) నుండి ఆశించే ఫలితాలు

* ఆకారం, పరిమాణం ఆధారంగా వివిధ వస్తువులను వర్గీకరించడం, 20 వరకూ వివిధ వస్తువులను సంఖ్యలతో లెక్కించి, వల్లె వేయగలగడం.
* 1 నుండి 20 వరకు సంఖ్యలలో 1 నుండి 9వరకు సంఖ్యలతో వస్తువులను లెక్కించడం. 20 వరకు సంఖ్యలలో రెండు సంఖ్యలను పోలికలు కట్టడం.

  ఉదా॥ తరగతిలో బాలురు, బాలికలకన్నా ఎంతమంది ఎక్కువ? ఎంత మంది తక్కువ? బేరీజు వేయగలగడం
* 1 నుండి 20 వరకు సంఖ్యలను ఉపయోగించి నిత్యజీవిత సన్నివేశాలలో సంకలనం, వ్యవకలనం చేయడం.మూర్త వస్తువులతో 9 వరకు సంఖ్యలతో సంకలన న్యాయం తెల్సుకొనుట. ఉదా: 3+3 = 6 అనగా 3నకు మరొక 3 కలుపగా 6 అయినది. 1 నుండి 9 వరకు సంఖ్యలు ఉపయోగించి వ్యవకలనాలు చేయగలుగుట. ఉదా: 9 వస్తువుల నుండి 3 వస్తువులు తీసివేయగా 6 మిగులుతాయి అనే సందర్భంలో 9 – 3 = 6 వాక్యం తెలియుట. 1 నుండి 9 వరకు గల సంఖ్యలతో నిత్యజీవిత సమస్యలను సంకలన, వ్యవకలనాలతో సాధించుట.
* 99 వరకు సంఖ్యలను గుర్తించుట, సంజ్ఞలలో వ్రాయుట
* ఘనాకార వస్తువులను, వాటి ఆకారాల యొక్క భౌతిక లక్షణాలను, సొంతభాషలో వ్యక్తపరుచుట. ఉదా: బంతిదొర్లుట, పెట్టె జారుట మొ॥
* అతి తక్కువ దూరాలను / పొడవులను, ప్రామాణికం కాని కొలతలైన వేలు, మడంపొడవు, పాదం పొడవు మొ॥ వాటితో కొలుచుట.
* సంఖ్యల యొక్క అమరికలను ఆకారాలను / వస్తువు యందు గుర్తించుట, అమర్చుట. ఉదా:

  – △□□△□□

  – 1,2,3,4,5, – , – , –

  – 1,3,5, – , – , –

  – 2,4,6, –,–,–,

  – 1,2,3,1,2,–,–,1, –, –, –, 3, –,–,–
* పటాలను, ఆకారాలను సేకరించుట, వాటిలో ఇమిడివున్న సంఖ్యలను దృశ్యీకరించుట తద్వారా నమోదు కాబడిన వివరాలను వ్యాఖ్యానించుట.

  ఉదా: ఒక పూతోటలో రకరకాల పూల మొక్కలకు పూసిన పుష్పాలు, వాటి రంగులు, ఎక్కువ, తక్కువ మొ॥నవి.
* 'సున్న' యొక్క భావనను అవగాహన చేసుకొని అభివృద్ధి పరుచుట.

GOVT. OF ANDHRA PRADESH - SCHOOL EDUCATION
STATE COUNCIL OF EDUCATIONAL RESEARCH & TRAINING
LEARNING OUTCOMES

CLASS: I SUB: English

## 1. LISTENING AND SPEAKING: THE LEARNER

* listens to English words, greetings, polite forms of expression, simple sentences, and responds in English or the home language or signing (using sign language).
* listens to instructions and draws a picture.
* produces words with common blends like 'br', 'fr' like 'brother', 'frog' etc.
* recites poems / rhymes with actions.
* responds orally (in any language including sign language) to comprehension questions related to stories /poems.
* talks about self / situations / pictures in English.

## 2. READING COMPREHENSION: THE LEARNER

* associates words with picture.
* identifies characters and sequence of a story and asks questions about the story.
* names familiar objects seen in the pictures.
* recognises letters and their sounds A-Z.
* reads and develops one's own perceptions.

## 3. CONVENTIONS OF WRITING: THE LEARNER

* differentiates between small and capital letters in print or Braille etc.
* Capitalization in the beginning of the Proper names and sentences.
* Uses full-stop at the end of sentences.

## 4. GRAMMATICAL AWARENESS:THE LEARNER

* uses nouns such as 'boy', 'sun', and prepositions like 'in', 'on', 'under'
* understands the structure of simple sentences.

## 5. VOCABULARY: THE LEARNER

* uses nouns such as 'boy', 'sun', and prepositions like 'in', 'on', 'under' etc.

## 6. CREATIVE WRITING: THE LEARNER

* draws, scribbles in response to poems and stories.
* writes simple words like 'fan', 'hen', 'rat' etc.
* carries out simple instructions such as 'Shut the door.', 'Bring me the book.', and such others.

## వినడం, మాట్లాడడం

* విభిన్న లక్ష్యాల కొరకు తన భాష / పాఠశాల భాషలను ఉపయోగిస్తూ సంభాషిస్తారు. ఉదా: కథలు, బాల గేయాలు వినిపించుట విషయజ్ఞానం కొరకు ప్రశ్నించుట, స్వీయ అనుభవాలను జోడించుట.
* శ్రవణ సామగ్రి (కథలు, బాల గేయాలు మొదలైనవి) గురించి సంభాషిస్తారు. ప్రశ్నిస్తారు. తమ అభిప్రాయం తెలుపుతారు.
* భాషలన్నింటికి తగిన స్థానం లభిస్తుంది. అంతేకాక ఆయా భాషల పదజాలాలు వ్యక్తీకరణల వికాసమునకు అవకాశం లభిస్తుంది.
* చిత్రాలలోని సూక్ష్మ మరియు ప్రత్యక్ష పార్శ్వాలను నిశిత దృష్టితో పరిశీలిస్తారు.
* ప్రింటు (లిఖిత / ముద్రిత), అముద్రిత (బొమ్మలు, ఇతర గ్రాఫిక్స్) మధ్య తేడాను తెలసికొనగలగుతారు.
* భాషాంతర్గత అంత్య అక్షరాలు, పదాలతో ఆడుకొని, ఆనందిస్తారు. ఉదా: పిల్లి, బల్లి, నల్లి.
* విభిన్న లక్ష్యాల కొరకు తన భాష / పాఠశాల భాషలను ఉపయోగిస్తూ సంభాషిస్తారు. ఉదా: కథలు, గేయాలు వినిపించుట విషయజ్ఞానం కొరకు ప్రశ్నించుట, స్వీయ అనుభవాలను జోడించుట.

## చదవడం

* ముద్రించి ఉన్న సామగ్రి నుండి వాక్యాలను, పదాలను, అక్షరాలను గుర్తిస్తారు. ఉదా: నాపేరు విమల, ఈ వాక్యము ఎక్కడ ఉన్నది? ఈ వాక్యంలో పేరు ఎక్కడ ఉన్నది? 'పేరు' లో 'ల' ను గుర్తించుట.
* వరుస చిత్రాలలో ఉన్న సంఘటనలను / పాత్రలను గమనించి కథను అర్థం చేసుకొంటారు. ప్రశంసిస్తారు.
* పాఠశాలలో మరియు బయట (పఠనాలయాలు / గ్రంథాలయాలు) తమకు నచ్చిన పుస్తకాలను స్వయంగా ఎంచుకుంటారు. చదివే ప్రయత్నం చేస్తారు.
* తెలిసిన / తెలియని లిఖిత సామగ్రి (మధ్యాహ్న భోజన పట్టిక, తన పేరు, తరగతి పేరు, నచ్చిన పుస్తకం పేరు మొదలైనవి) పై ఆసక్తి చూపుతారు. సంభాషిస్తారు. వివిధ పద్ధతులలో పదాల అర్థాలను శోధిస్తారు. ఉదా: బొమ్మలను చూచి పదాల అర్థాలను గ్రహించుట అక్షరాలను గుణింతచిహ్నాలను గ్రహించుట, అక్షరాలను గుణింత చిహ్నాలను ఉపయోగించుట, పూర్వానుభవాన్ని, జ్ఞానాన్ని ఉపయోగించి పదాలను అంచనావేయుట.
* చదివిన కథలు, సన్నివేశ చిత్రాలు మొదలైనవాటిలో లిపి చిహ్నాలు / పదాలు / వాక్యాలు మొదలైనవాటిని చూసి వాటి ధ్వనులను విని అర్థంచేసికొని గుర్తించగలుగుతారు.
* పరిసరాలలో వివిధ సందర్భాలలో ముద్రించబడి ఉన్న పదాలను వాటి అర్థాలను అంచనా వేస్తారు. ఉదా: చాక్లెట్ కవర్‌పై దానిపేరు చదువుతారు.

## వ్రాయడం

* 'వ్రాయడం' సామర్థ్యం ద్వారా తమ స్థాయిని బట్టి బొమ్మలను, వంకర-టింకర గీతలను, అక్షరాల ఆకారాలను, Invented Spelling,Conventional Writing ల ద్వారా తమ మనస్సులోని భావనలను, విన్న విషయాలను రాసే ప్రయత్నం చేస్తారు.
* వర్ణమాలలోని అక్షరాల ఆకారాలను, చిహ్నాలను గుర్తిస్తారు.
* తాము స్వయంగా తయారుచేసిన చిత్రాల పేర్లు రాస్తారు. పడవ బొమ్మ వేసి దాని కింద 'పడవ' అని వ్రాయడం